# పత్రికా ప్రకటన

తేది.26.05.2018.

## సెల్‌ఫోన్‌లు దొంగతనానికి పాల్పడే పాత నేరస్తుడు అరెస్ట్

***అతని వద్ద నుండి 2 నేరాలలో సుమారు రూ.25 వేలు విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేసధ్యంలో ది.26.05.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఎన్.టి.ఆర్ కాప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేస్తుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో తిరుగుతూ సెల్‌ఫోన్‌లు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతని వద్దనుండి సుమారు రూ.25 వేలు విలువ చేసే మూడు సెల్‌ఫన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుని వివరాలు :**

1) విజయవాడ, వాంబేకాలనీకి చెందిన వేముల వెంకటేశ్వర రావు (27)

విచారణలో... పై నిందితుడు చిన్న తనమునుండి కూలిపనులు చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి కూలిపనులు చేస్తూ వచ్చిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని, చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ 2017వ సంవత్సరంలో సైకిల్ దొంగతనం కేసులో జైలుకు వెళ్ళడం జరిగింది. ఈ క్రమంలో జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన వ్యసనాలకు డబ్బులు సరిపోక మరలా తన పాత ప్రవృత్తిని మానక మరలా దొంగతనాలను చేయడం ప్రారంభించినాడు. ఈ క్రమంలో నిందితుడు విజయవాడ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ 2018వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పున్నమీ ఘాట్‌లో ఉదయవ సమయంలో ఒక వ్యక్తి తన బట్టలు, డబ్బులు, సెల్‌ఫోన్‌లను తన బ్యాగ్‌లో పెట్టి తన బైకుకు తగిలించి వెళ్ళి స్నానం చేస్తుండగా అది గమనించి ఎవరికీ అనుమానం రాకుండా ఆ బ్యాగ్‌ను దొంగలించి, బ్యాగ్‌లోన్ సెల్‌ఫోన్ మరియు నగదును దొంగిలించడం జరిగింది.

పై నేరమునకు ముందు 2017వ సంవత్సరంలో జులై నెలలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరుగుతుండగా మధ్యహానం సమయంలో ఒక అపార్ట్ మెంట్ సెల్లార్‌లో ఒక మహిళ తన సెల్‌ఫోన్ మాట్లాడి స్కూటీపైన పెట్టి మరిచిపోయి వెళ్ళడం గమనించి అక్కడ పనిచేసే వాడిలాగా వెళ్ళి అక్కడ ఎవ్వరికి అనుమానం రాకుడా ఆ సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ రోజు దొంగిలించిన సెల్‌ఫోన్‌లను ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ సమీపంలో అమ్మడానికి ప్రయత్నిస్తుండగా సిసియస్ పోలీసువారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు నిందితుడిని ది.26.5.18వ తేది అరెస్ట్ చేసి దొంగిలించిన రూ.25 వేలు విలువ చేసే మూడు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--